Registered No. HSE/49 [Price : Rs. 4-50 Paise.

# తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 7] HYDERABAD, SATURDAY, OCTOBER 8, 2016

### TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

The following is the authoritative text in English language of the Ordinance promulgated by the Governor on the 8th October, 2016 being published under article 348 (3) of the Constitution of India for general information:-

### TELANGANA ORDINANCE No. 7 OF 2016.

Promulgated by the Governor in the Sixty-seventh Year of the Republic of India.

**AN ORDINANCE TO PROVIDE FOR THE ESTABLISHMENT OF KARIMNAGAR POLICE COMMISSIONERATE FOR THE METRO-POLITAN AREA OF KARIMNAGAR AND FOR THE MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**



O. 165-1[GH]

WHEREAS, under sub-section (1) of section 8 of the Code of Criminal Procedure, 1973, the Government is empowered to declare any area in the State comprising a City or Town whose population exceeds one million, as a Metropolitan area;

And whereas, in view of the rapid urbanization, the Government, in exercise of the powers conferred under sub-section (1) of section 8 of the Code of Criminal Procedure, 1973, have in G.O.Ms.No. 162, Home (Legal) Department dated, 26.09.2016, as subsequently amended by G.O.Ms. No. 168, Home (Legal) Department, dated 7.10.2016, declared the police stations under the Divisions of Karimnagar as Metropolitan Area of Karimnagar for the purpose of the said code;

And whereas, from the point of view of prevention of crime, maintenance of law and order and to tackle problems of growing urbanisation, the Government have decided to establish a separate Commissionerate to maintain the law and order in the Karimnagar Metropolitan Area, from the point of view of the administrative convenience and geographic back-ground;

And whereas, it has been decided to give effect to the above decision immediately;

AND WHEREAS, the Legislature of the State is not now in session and the Governor of Telangana is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action;

Now, therefore, in exercise of the powers conferred by clause (1) of article 213 of the Constitution of India, the Governor hereby promulgates the following Ordinance:-

**Short title, extent and commencement.**

1. (1) This Ordinance may be called the Karimnagar (Metropolitan Area) Police Ordinance, 2016.

(2) It extends to the limits of Karimnagar Metropolitan Area, declared by the Government by notification.

(3) It shall come into force at once.

**Definitions.**

2. (1) In this Ordinance, unless the context otherwise requires,-

(a) the "Karimnagar Metropolitan Area" means, the areas notified by the Government in this behalf;

(b) "Commissioner" means, Commissioner of Police appointed by the Government under section 5 of the Ordinance and the word "Commissionerate" shall be construed accordingly;

(c) "Collector and District Magistrate" means, the District Collector and the District Magistrate of concerned District;

(d) "Government" means, the State Government of Telangana;

(e) "Notification" means, a notification published in the Telangana Gazette and the word "notified" shall be construed accordingly;

(f) "prescribed" means prescribed by rules under this Ordinance.

Act IX of 1348 F.

(2) The words and expressions used in this Ordinance and not defined, but defined in the Hyderabad City Police Act, 1348 F shall have the meanings respectively assigned to them in the said Act.

**Establishment of Karminagar Police Commissionerate for the Metropolitan Area of Karimnagar. Central Act 2 of 1974.**

3. (1) With effect from the commencement of this Ordinance, the areas as notified by the Government as Karimnagar Metropolitan Area under section 8 of the Code of Criminal Procedure, 1973, shall be the Karimnagar Police Commissionerate for the purpose of this Ordinance, and on such commencement the Karimnagar Police Commissionerate shall be deemed to have been established for the said Metropolitan Area of Karimnagar:

Provided that the Government may, from time to time, after consultation with the Collector and District Magistrate and Commissioner, by notification in the Telangana Gazette, alter the limits of the Commissionerate constituted under this sub-section so as to include therein or to exclude therefrom the areas specified in the notification:

Provided further that the power to issue a notification under this sub-section shall be subject to previous publication.

Act X of 1329 F.

(2) Subject to the provisions of sub-sections (3) and (4), the Telangana District Police Act, 1329 F, shall with effect from the commencement of this Ordinance, cease to apply to the Karimnagar Metropolitan Area.

(3) Such cessation shall not effect,-

Act X of 1329 F.

(a) the previous operation of the Telangana District Police Act, 1329 F in respect of the areas within the Metropolitan area of Karimnagar;

(b) any penalty, forfeiture or punishment incurred in respect of any offences committed under the provisions of the Telangana District Police Act, 1329 F; or

(c) any investigation, legal proceedings or remedy in respect of such penalty, forfeiture or punishment and any such penalty, forfeiture or punishment may be imposed as if this Ordinance had not been promulgated. Act X of 1329 F.

(4) Notwithstanding anything contained in sub-section (2), all notifications, rules, regulations, orders, directions and powers made, issued or conferred under the provisions of the Telangana District Police Act, 1329 F, and in force at the commencement of this Ordinance, shall so far as they are not inconsistent with the provisions of this Ordinance continue to be in force in the Karimnagar Metropolitan Area, until they are replaced by the notification, rules, regulations, orders, directions and powers to be made or issued or conferred under this Ordinance. Act X of 1329 F.

**Organisation of Police.**

4. (1) With effect from the date of commencement of this Ordinance, the Police Force functioning in the Karimnagar Metropolitan area shall be deemed to be the Police Force of such Metropolitan area.

(2) Notwithstanding anything contained in sub-section (1), it shall be competent for the Government to appoint any Police Force as may be prescribed in this behalf from time to time.

**Appointment and removal of Police Commissioner.**

5. (1) The control and supervision of Police Force specified under section 4 shall, subject to the orders of the Government, be vested in an officer, who shall be called the Commissioner of Karimnagar for the metropolitan area and who may, from time to time, be appointed and removed by the Government.

(2) The Headquarters of the Commissionerate shall be at Karimnagar or at such other place as may be notified.

(3) The Commissioner shall be designated as Commissioner of Police and Additional District Magistrate, Karimnagar.

**Appointment of Deputy Commissioner and Assistant Commissioner.**

6. (1) The Government may, from time to time, appoint one or more Deputy Commissioners and one or more Assistant Commissioners or may remove any Deputy Commissioner or Assistant Commissioner so appointed.

(2) Every such Deputy Commissioner shall, subject to the orders of the Commissioner, be competent to exercise all powers or perform some of the duties which are required to be performed by the Commissioner under this Ordinance or any other enactment for the time being in force, and every Assistant Commissioner of Police appointed under sub-section (1) shall exercise such powers or perform such duties as may from time to time be conferred upon or assigned to him by the Commissioner:

Provided that the Deputy Commissioner and Assistant Commissioner shall not exercise the powers regarding making rules for regulation of traffic and for preservation of orders and judicial powers of superior police officer, vested in the Commissioner.

**Application of the provisions of the**

7. (1) Save as otherwise expressly provided herein, all the provisions of the Hyderabad City Police Act, 1348 F, (hereinafter in this section called "the said Act") including the provisions relating to make rules for

regulation of traffic and for preservation of orders and giving directions to public are hereby extended to and shall apply *mutatis mutandis* to the Karimnagar Commissionerate and the said Act shall, in relation to the Commissionerate be read and construed as if the provisions of the said Act had formed part of this Ordinance.

**Hyderabad City Police Act, 1348F. Act IX of 1348F.**

(2) The Commissioner and the Deputy Commissioners of Police of Karimnagar Police Commissionarate shall exercise the powers of the District Magistrate under section 47 of the Hyderabad City Police Act, 1348 F in the limits of urban police stations as may be notified by the Government, from time to time, in consultation with the Collector and District Magistrate /Commissioner of Police.

**Act IX of 1348 F.**

(3) For the purpose of facilitating the application of the provisions of the Hyderabad City Police Act, 1348 F to the Karimnagar Commissionerate, the Government may, by notification, make such adaptations and modifications of the said Act and rules, notifications, regulations, orders, directions made thereunder whether by way of repealing, amending or suspending any provision thereof as may be necessary or expedient and thereupon the said Act and the rules, notifications, regulations, orders and directions made thereunder, shall apply to the Karimnagar Commissionerate, subject to the adaptation and modifications so made.

**Act IX of 1348 F.**

(4) Notwithstanding that no provision or insufficient provision has been made under sub-section (3) for the adaptation of the provisions of the said Act, rules, notifications, regulations, orders and directions made

thereunder, any Court, Tribunal or authority, required or empowered to enforce those provisions may, for the purpose of facilitating their application to the Commissionerate, construe these provisions in such manner, without affecting the substance, as may be necessary or proper in regard to the matter before the Court, Tribunal or Authority.

**Power to remove difficulty.**

8. (1) If any difficulty arises in giving effect to the provisions of this Ordinance, the Government may, by notification in the Telangana Gazette do anything not inconsistent with such provisions which appear to them to be expedient or necessary for the purpose of removing the difficulty.

(2) Every notification issued under this section shall be laid before the Legislature of the State as soon as possible after it is issued and if the Legislature agrees in making any modification in the notification or in the annulment of the notification, the notification shall thereafter have effect only in such modified form or stand annulled as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that notification.

**Power to give directions.**

9. The Government may, from time to time, give such directions not inconsistent with the provisions of the Ordinance or the rules made thereunder to the Karimnagar Commissionerate as it may consider necessary for carrying out the purposes of this Ordinance.

**Power to make rules.**

10. (1) The Government may, by notification, make rules for carrying out all or any of the purposes of this Ordinance.

(2) Every rule made under this Ordinance shall immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions, and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislature agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

**Amendment of Act X of 1329 Fasli.**

11. In the Telangana District Police Act, 1329 F, in section 1, for the words "and the Cyberabad Metropolitan Area", the words "Cyberabad Metropolitan Area, the Rachakonda Metropolitan Area, the Warangal Metropolitan Area and the Karimnagar Metropolitan Area" shall be substituted.

**E.S.L. NARASIMHAN,**
Governor of Telangana.

**A. SANTHOSH REDDY,**
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs & Justice,
Law Department.

Registered No. HSE/49

# తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 7] HYDERABAD, SATURDAY, OCTOBER 8, 2016.

## TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

## తెలంగాణ చట్టములు, అధ్యాదేశములు మరియు వినియమములు మొదలగునవి

2016, అక్టోబర్ 8వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశమును అందరి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా ప్రచురించడమైనది.

## 2016లోని 7వ అధ్యాదేశము

భారత ప్రజారాజ్యపు అరవై ఏడవ సంవత్సరములో గవర్నరుచే జారీ చేయబడినది.



O. 165 (rsn)

**కరీంనగర్ మహానగర ప్రాంతము కొరకు కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌ను ఏర్పాటు చేయుట కొరకు మరియు దానికి సంబంధించిన లేదా అనుషంగికమైన విషయములను నిబంధించుటకైన అధ్యాదేశము.**

క్రిమినలు ప్రకియా స్మృతి, 1973 యొక్క 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద రాష్ట్రములో ఒక మిలియనుకు మించి జనాభాను కలిగిన ఏదేని నగర లేక పట్టణ ప్రాంతమును మహానగర ప్రాంతముగా ప్రఖ్యానించుటకు ప్రభుత్వము అధికారమును కలిగియున్నందుననూ;

మరియు త్వరితగతిన పట్టణ ప్రాంతములు అభివృద్ధి చెందుతున్నందున, క్రిమినలు ప్రక్రియ స్మృతి, 1973 యొక్క 8వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) క్రింద ఒసగబడిన అధికారములను వినియోగించుచూ, ప్రభుత్వము, సదరు స్మృతి యొక్క ప్రయోజనము కొరకు, 26.09.2016 తేదీగల హోం (లీగల్) శాఖ జీ.ఓ.ఎమ్.ఎస్. నెం. 162ను తదనంతరము 07.10.2016వ తేదీ నాటి హోం (లీగల్) శాఖ వారి జీ.ఓ.ఎమ్.ఎస్. నెం. 168 ద్వారా సవరించబడినట్లుగా కరీంనగర్ డివిజన్ల క్రింది పోలీసు స్టేషన్ల ప్రాంతమును, కరీంనగర్ మహానగర ప్రాంతముగా ప్రఖ్యానించినందుననూ;

నేరములను నిరోధించుటకు, శాంతి భద్రతలను కాపాడుటకు మరియు పెరుగుతున్న పట్టణ ప్రాంత సమస్యలను పరిష్కరించుటకై ప్రభుత్వము, పరిపాలనా సౌలభ్యము మరియు భౌగోళిక పరిస్థితులను దృష్టియందుంచుకొని కరీంనగర్ మహానగర ప్రాంతములో శాంతి

భద్రతలను కాపాడుటకై విడిగా ఒక కమీషనరేటును స్థాపించుటకు నిర్ణయించినందుననూ;

పై నిర్ణయమును వెంటనే అమలు పరచవలెనని నిర్ణయించినందుననూ;

రాష్ట్రశాసనమండలి ఇప్పుడు అధివేశనములో లేనందుననూ, మరియు వెంటనే చర్య తీసుకొనవలసిన పరిస్థితులు ఏర్పడినవని తెలంగాణ గవర్నరు అభిప్రాయపడినందుననూ;

భారత సంవిధానం యొక్క 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారాలను వినియోగిస్తూ, గవర్నరు ఇప్పుడు ఇందుమూలంగా ఈ క్రింది అధ్యాదేశమును జారీ చేయుచున్నారు:-

1. (1) ఈ అధ్యాదేశమును కరీంనగర్ (మహానగర ప్రాంత) పోలీసు అధ్యాదేశము, 2016 అని పేర్కొనవచ్చును; సంగ్రహ నామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, ప్రభుత్వము అధిసూచన ద్వారా ప్రఖ్యానించిన కరీంనగర్ మహానగర ప్రాంతపు హద్దుల వరకు విస్తరించును;

(3) ఇది, వెంటనే అమలులోనికి వచ్చును.

2. (1) ఈ అధ్యాదేశములో, సందర్భమును బట్టి అర్థము వేరు విధముగా ఉన్ననే తప్ప, - నిర్వచనము.

(ఎ) "కరీంనగర్ మహానగర ప్రాంతము" అనగా ఈ విషయములో ప్రభుత్వముచే అధిసూచించబడిన ప్రాంతములు అని అర్థము;

(బి) "కమీషనరు" అనగా ఈ అధ్యాదేశపు 5వ పరిచ్ఛేదము క్రింద కరీంనగర్ మహానగర ప్రాంతమునకు ప్రభుత్వముచే నియమించబడిన పోలీసు కమీషనరు అని అర్థము, మరియు "కమీషనరేట్" అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(సి) "కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్" అనగా సంబంధిత జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ అని అర్థము;

(డి) "ప్రభుత్వము" అనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(ఇ) "అధిసూచన" అనగా తెలంగాణ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచించబడిన" అనుపదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(ఎఫ్) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము.

(2) ఈ అధ్యాదేశమునందు ఉపయోగింపబడి, నిర్వచింపబడని పదములు మరియు పద బంధములకు హైదరాబాద్ నగర పోలీసు చట్టము, 1348 ఫసలీలో నిర్వచింపబడిన, ఆ చట్టములో వాటికి ఈయబడిన అర్థములనే కలిగియుండును.

1348 ఫసలీలోని 9వ చట్టము.

3. (1) ఈ అధ్యాదేశము ప్రారంభమైనప్పటి నుండి క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లోని 8వ పరిచ్ఛేదము క్రింద కరీంనగర్ మహానగర ప్రాంతముగా, ప్రభుత్వముచే అధిసూచింపబడినట్టి ప్రాంతములు, ఈ చట్టము నిమిత్తము కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌గా యుండవలెను మరియు అట్టి ప్రారంభ తేది నుండి సదరు కరీంనగర్ మహానగర ప్రాంతము కొరకు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ ఏర్పాటు అయినట్లుగా భావించబడవలెను: కరీంనగర్ మహానగర ప్రాంతమునకు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ ఏర్పాటు. 1974లోని 2వ కేంద్ర చట్టము.

అయితే, ప్రభుత్వము, ఆయా సమయములందు, కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటును మరియు కమీషనరును సంప్రదించిన తరువాత తెలంగాణ గెజెటులో అధిసూచన ద్వారా, ఈ ఉప పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన కమీషనరేటులో, అధిసూచనలో నిర్దిష్టపరచిన ప్రాంతములను చేర్చుటకు లేక దాని నుండి వాటిని తొలగించుటకు కమీషనరేటు హద్దులను మార్చవచ్చును:

అంతేకాక, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద అధిసూచనను జారీ చేయు అధికారము పూర్వ ప్రచురణకు లోబడియుండవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (3) మరియు (4) యొక్క నిబంధనలకు లోబడి, తెలంగాణ జిల్లా పోలీసు చట్టము, 1329 ఫసలీ ఈ చట్టము ప్రారంభమైనప్పటి నుండి కరీంనగర్ మహానగర ప్రాంతమునకు వర్తించుట సమాప్తం కావలెను. 1329 ఫసలీలోని 10వ చట్టము.

(3) అట్టి సమాప్తము వలన,–

1329 ఫసలీలోని 10వ చట్టము.

(ఎ) కరీంనగర్ మహానగర ప్రాంతములో కూడియున్నట్టి ప్రాంతము విషయములో తెలంగాణ జిల్లా పోలీసు చట్టము, 1329 ఫసలీ పూర్వ అమలుపై ఎట్టి ప్రభావము ఉండదు.

1329 ఫసలీలోని 10వ చట్టము.

(బి) తెలంగాణ జిల్లా పోలీసు చట్టము, 1329 ఫసలీ యొక్క నిబంధనల క్రింద చేసిన ఏవేని అపరాధములకు సంబంధించి విధించిన ఏదేని పెనాల్టీ, జప్తు లేక శిక్షలపై ఎట్టి ప్రభావము ఉండదు; లేక

(సి) అట్టి పెనాల్టీ, జప్తు లేక శిక్ష విషయములో ఏదేని దర్యాప్తు, న్యాయిక చర్యలు లేక ప్రత్యుపాయములపై ఎట్టి ప్రభావము ఉండదు మరియు ఈ అధ్యాదేశము ఆమోదించబడకుండిన ఎట్లో అట్లే, ఏదేని అట్టి పెనాల్టీ, జప్తు లేక శిక్ష విధించబడవచ్చును.

1329 ఫసలీలోని 10వ చట్టము.

(4) ఉపపరిచ్ఛేదము (2)లో ఏమి వున్నప్పటికినీ, తెలంగాణ జిల్లా పోలీసు చట్టము, 1329 ఫసలీలోని నిబంధన క్రింద చేయబడి, జారీ చేయబడి లేక ఒసగబడి మరియు ఈ అధ్యాదేశము ప్రారంభమునాటికి అమలులోవున్న అన్ని అధిసూచనలు, నియమములు, వినియమములు, ఉత్తరువులు, ఆదేశములు మరియు అధికారములు ఈ అధ్యాదేశపు నిబంధనలకు అసంగతముగా లేనంతవరకు మరియు వాటిస్థానే ఈ అధ్యాదేశము క్రింద అధిసూచనలు, నియమములు, వినియమములు, ఉత్తరువులు, ఆదేశములు మరియు అధికారములు ఈయబడనంత వరకు, జారీ చేయనంతవరకు, లేక ఒసగబడునంతవరకు, అవి కరీంనగర్ మహానగర ప్రాంతములో అమలునందుండుట కొనసాగును.

పోలీసు వ్యవస్థ.

4. (1) ఈ అధ్యాదేశము ప్రారంభమైన తేదీ నుండి కరీంనగర్ మహానగర ప్రాంతములో పనిచేయుచున్న పోలీసు బలగమును అట్టి మహానగర ప్రాంత పోలీసు బలగముగా భావించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ విషయములో ఆయా సమయములందు విహితపరచబడు విధముగా ఏదేని పోలీసు బలగమును నియమించుటకు ప్రభుత్వము సమర్థత కలిగియుండును.

పోలీసు కమీషనర్ నియామకము మరియు తొలగింపు.

5. (1) 4వ పరిచ్ఛేదము క్రింద నిర్దిష్టపరచిన పోలీసు బలగముపై నియంత్రణ మరియు పర్యవేక్షణ, ప్రభుత్వ ఉత్తరువులకు లోబడి, మహానగర ప్రాంతము కొరకు కరీంనగర్ కమీషనరుగా పిలవబడు అధికారి యందు నిహితమైయుండును. ప్రభుత్వము ఈ అధికారిని ఆయా సమయములందు నియమించవచ్చును మరియు తొలగించవచ్చును.

(2) కమీషనరేటు ప్రధాన కార్యస్థానము, కరీంనగర్‌లో లేక అధిసూచించబడునట్టి ఇతర స్థలములో ఉండవలెను.

(3) కమీషనరును కరీంనగర్ పోలీసు కమీషనరు మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేటుగా పేర్కొనవలెను.

డిప్యూటీ కమీషనరు మరియు సహాయ కమీషనరు నియామకము.

6. (1) ప్రభుత్వము, ఆయా సమయములందు, ఒకరు లేక అంతకంటే ఎక్కువ మంది డిప్యూటీ కమీషనర్లను మరియు ఒకరు లేక అంతకంటే ఎక్కువ మంది సహాయ కమీషనర్లను నియమించవచ్చును లేక అట్లు నియమించబడిన డిప్యూటి కమీషనరు లేక సహాయ కమీషనరు నెవరినైనను తొలగించవచ్చును.

(2) అట్టి ప్రతి డిప్యూటీ కమీషనరు, కమీషనరు ఉత్తరువులకు లోబడి, ఈ అధ్యాదేశము క్రింద లేదా తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర అనుశాసనము క్రింద కమీషనరు నిర్వర్తించవలసిన అన్ని అధికారములను వినియోగించుటకు లేదా ఆయన నిర్వర్తించవలసిన కొన్ని విధులను నిర్వర్తించుటకు సమర్థత కలిగియుండును మరియు ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన ప్రతి సహాయ పోలీసు కమీషనరు, కమీషనరుచే ఆయా సమయములందు తనకు ఒసగబడిన లేక అప్పగించబడినట్టి అధికారములను వినియోగించవలెను లేక విధులను నిర్వర్తించవలెను:

అయితే, అట్టి డిప్యూటీ కమీషనరు మరియు సహాయ కమీషనరు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కొరకు మరియు ఉన్నత పోలీసు అధికారి యొక్క ఉత్తరువులను మరియు న్యాయిక అధికారములను పరిరక్షించుట కొరకు నియమములను చేయుటకు సంబంధించి కమీషనరు యందు నిహితమైయున్నట్టి అధికారములను వినియోగించరాదు.

హైదరాబాద్ నగర పోలీసు చట్టము, 1348 ఫసలీ నిబంధనల వర్తింపు. 1348 ఫసలీలోని 9వ చట్టము.

7. (1) ఇందులో అన్యథా అభివ్యక్తముగా నిబంధింపబడిననే తప్ప, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మరియు ఉత్తరువుల పరిరక్షణకు మరియు ప్రజలకు ఆదేశములను జారీ చేయుటకు సంబంధించిన నిబంధనలతో సహా (ఇటు పిమ్మట ఈ పరిచ్ఛేదములో సదరు చట్టము అని పేర్కొనబడు) హైదరాబాద్ నగర పోలీసు చట్టము, 1348 ఫసలీ యొక్క నిబంధనలన్నియూ కరీంనగర్ కమీషనరేటుకు ఇందు మూలముగా విస్తరింప చేయబడి అవసరమైన మార్పులతో వర్తించవలెను. కమీషనరేటుకు సంబంధించి సదరు చట్టములోని నిబంధనలు ఈ అధ్యాదేశములో భాగమైయుండిన ఎట్లో అట్లే చదివి అన్వయించుకొనవలెను.

(2) కరీంనగర్ పోలీసు కమీషనరేటు యొక్క కమీషనరు మరియు డిప్యూటి కమీషనర్లు, కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు పోలీసు కమీషనరుతో సంప్రదించి ఎప్పటికప్పుడు ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి పట్టణ పోలీసు స్టేషన్ల పరిధులలో హైదరాబాద్ నగర పోలీసు చట్టము, 1348 ఫసలీ యొక్క 47వ పరిచ్ఛేదము క్రింద జిల్లా మేజిస్ట్రేటుకున్న అధికారములను వినియోగించవలెను. 1348 ఫసలీలోని 9వ చట్టము.

(3) హైదరాబాద్ నగర పోలీసు చట్టము, 1348 ఫసలీ యొక్క నిబంధనలను కరీంనగర్ కమీషనరేటుకు వర్తింపచేయుటకు వీలు కల్పించుటకుగాను, ప్రభుత్వము అధిసూచన ద్వారా, సదరు చట్టమునకును, దాని క్రింద చేయబడిన నియమములకును, అధిసూచనలకును, వినియమములకును, ఉత్తరువులకును, ఆదేశములకును, అందలి ఏదేని నిబంధనను రద్దు చేయుటద్వారా గాని, సవరించుట ద్వారా గాని, లేక నిలిపివేయుట ద్వారా గాని అవసరమైన లేక ఉపయుక్తమైన అనుకూలాను సవరణలను, మార్పులను చేయవచ్చును, అటు పిమ్మట సదరు చట్టము మరియు దాని క్రింద చేయబడిన నియమములు, అధిసూచనలు, వినియమములు, ఉత్తరువులు మరియు ఆదేశములు, అట్లు చేయబడిన అనుకూలాను సవరణలకు, మార్పులకు లోబడి కరీంనగర్ కమీషనరేటుకు వర్తించవలెను. 1348 ఫసలీలోని 9వ చట్టము.

(4) సదరు చట్టపు నిబంధనలు లేదా దాని క్రింద చేయబడిన నియమములు, అధిసూచనలు, వినియమములు, ఉత్తరువులు మరియు ఆదేశములను అనుకూలానుసరణము చేయుటకు ఉపపరిచ్ఛేదము (3) క్రింద ఎట్టి నిబంధన లేదా చాలినంత నిబంధన లేనప్పటికీ, వాటిని

కమీషనరేటుకు వర్తింపచేయుటకుగాని, ఈ నిబంధనలను అమలు పరచవలసిన లేదా అమలుపరుచుటకు అధికారమీయబడిన ఏదేని న్యాయస్థానము, ట్రిబ్యునలు లేదా ప్రాధికార సంస్థ ఆ న్యాయస్థానము, ట్రిబ్యునలు, లేదా ప్రాధికార సంస్థ సమక్షమున ఉన్న విషయములలో అవసరమైనట్టి సముచితమైన సారాంశమును భంగపరచని రీతిలో ఈ నిబంధనలను అన్వయించవచ్చును.

చిక్కులను తొలగించుటకు అధికారము. 8. (1) ఈ అధ్యాదేశము యొక్క నిబంధనలను అమలుపరుచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, ప్రభుత్వము తెలంగాణ గెజెటులో అధిసూచన ద్వారా, అట్టి నిబంధనలకు అసంగతముగా లేకండా ఆ చిక్కును తొలగించుటకు అవసరమని లేక ఉపయుక్తమని తమకు తోచునట్టి నిబంధనలను చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద జారీ చేసిన ప్రతి అధిసూచనను దానిని జారీ చేసిన వెంటనే రాష్ట్రశాసన మండలి సమక్షమున ఉంచవలెను మరియు రాష్ట్ర శాసన మండలి ఆ అధిసూచనలో ఏదేని మార్పు చేయుటకు, అధిసూచనను రద్దు చేయుటకు అంగీకరించినచో అటు పిమ్మట ఆ అధిసూచన అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగి వుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ అధిసూచన క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

9. ప్రభుత్వము, ఆయా సమయములందు ఈ అధ్యాదేశము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ఈ అధ్యాదేశములోని నిబంధనలు మరియు దాని క్రింద చేయబడిన నియమములకు అసంగతముగా లేనట్టి మరియు అవసరమని భావించునట్టి ఆదేశములను కరీంనగర్ కమీషనరేటుకు ఈయవచ్చును. ఆదేశముల నిచ్చుటకు అధికారము.

10. (1) ఈ అధ్యాదేశపు ప్రయోజనములన్నింటిని గాని లేక వాటిలో వేటినైనగాని నెరవేర్చుటకు ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ఈ అధ్యాదేశము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి అధివేశమునందున్నచో ఆ అధివేశములోను, అది అధివేశనములో లేనిచో అవ్యవహితానంతర అధివేశనములోను దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధి పాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశములోగాని రెండు అనుక్రమ అధివేశనములలోగాని, అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియులోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచింపబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

1329 ఫసలీలోని 10వ చట్టము.

11. తెలంగాణ జిల్లా పోలీసు చట్టము, 1329 ఫసలీ యొక్క 1వ పరిచ్ఛేదములో "మరియు సైబరాబాద్ మహానగర ప్రాంతము" అను పదములకు బదులుగా "సైబరాబాద్ మహానగర ప్రాంతము, రాచకొండ మహానగర ప్రాంతము, వరంగల్ మహానగర ప్రాంతము మరియు కరీంనగర్ మహానగర ప్రాంతము" అను పదములను ఉంచవలెను.

**ఇ.ఎస్.ఎల్. నరసింహన్,**
తెలంగాణ గవర్నరు.

**ఏ. సంతోష్ రెడ్డి,**
ప్రభుత్వ కార్యదర్శి, న్యాయవ్యవహారములు,
శాసన వ్యవహారములు మరియు న్యాయపాలన,
న్యాయశాఖ.

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING AT
TELANGANA LEGISLATIVE ASSEMBLY PRESS, HYDERABAD.